# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ

కొనకనమిట్ల పెన్ పవర్ మార్చి 4

కొనకనమిట్ల పోలీస్ స్టేషన్ నీ డిఎస్పీ లక్ష్మినారాయణ మంగళవారం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ..కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలలో సిసి కెమరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు.ప్రజా ఫిర్యాదులలో ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే స్పందించాలని,స్టేషన్ కి వచ్చే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు.స్టేషన్ సిబ్బంది క్రమశిక్షణ,సమయపాలన,నిబద్ధత




కలిగివుండాలన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ వెంకటేశ్వర్లు,ఎస్.ఐ రాజ్ కుమార్,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్ పవర్ ప్రకాశం

# అక్రమ ఫాం-7 దరఖాస్తులపై విచారణకు సిట్




ప్రకాశం ఎస్పీ నేతృత్వంలో సాగనున్న దర్యాప్తు

గత ప్రభుత్వంలోనూ న్యాయపోరాటం చేసిన ఏలూరి

సిట్ విచారణకు పట్టుబట్టిన ఎమ్మెల్యే ఏలూరి

ఎమ్మెల్యే ఏలూరి కృషితో సిట్ బృందం ఏర్పాటు

రాష్ట్రస్థాయిలో సంచలనం రేకెత్తిస్తున్న సిట్

వైకాపా కుయుక్తులను అధిగమించి భారీ ఓట్ల మెజారిటీతో ఏలూరి విజయం

అక్రమాలకు పాల్పడిన వైసిపి నేతల వెన్నులో వణుకు



స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 03

అక్రమ మార్గంలో... అధికార దాహంతో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, తటస్తుల ఓట్లు తొలగించేందుకు అప్పటి అధికార పక్షం వైసిపి చేసిన అక్రమ ఫాం-7 దరఖాస్తుల వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ సీఎస్ కె విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందంలో గుంటూరు పశ్చిమ సబ్ డివిజన్ డిఎస్పి అరవింద్ ను సభ్యుడుగాను మరో అధికారిని సభ్యుడుగా నియమించుకుని వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది. సిట్ కు పోలీస్ స్టేషన్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందం సిఐడి డీజీపీ నియంత్రణలో పనిచేయనుంది. అలాగే సిట్ బృందానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించాలని బాపట్ల జిల్లా ఎస్పీ ని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి సిట్ బృందం దర్యాప్తు పురోగతిని ఈసీకి దర్యాప్తులో భాగంగా సిట్ ఎవరినైనా విచారించి, అరెస్టు చేయవచ్చునని ఉత్తర్వుల్లో పేర్కొంది.

**ఎమ్మెల్యే ఏలూరి పోరాటం...**

పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ మార్గంలో 24 వేలకు పైగా ఓట్లు తొలగించేందుకు వైసీపీ నేతలు,కార్యకర్తలు ఫాం-7 దరఖాస్తులు చేయించిన వ్యవహారం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఎమ్మెల్యే ఏలూరి పెద్ద ఎత్తున పోరాటం చేశారు. ఎన్నికల కమిషనర్ను కలిసి వినతి పత్రాలు అందజేశారు. అర్హులైన ఓటర్లను అన్యాయంగా తొలగిస్తున్నారని సాక్షాధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి న్యాయపోరాటానికి దిగారు. అధికార యంత్రాంగం మొత్తం అధికార పక్షానికి కొమ్ముకాస్తుందని, సాక్షాలతో సహా నిరూపించి పలువురు అధికారులను సస్పెండ్ అయ్యేలా చేశారు. ఆది నుంచి స్పష్టమైన అవగాహనతో ఓటర్లను చైతన్యం చేస్తూ ఎక్కడికక్కడ అప్రమత్తం చేశారు. ఒక దశలో హైకోర్టును ఆశ్రయించి ప్రభుత్వంపై పోరాటం సాగించారు.

**సిట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి...**

వైకాపా అధికార దాహంతో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు, మోసపూరిత సమాచారంతో ఓట్లను తొలగించేలా కుట్రలు చేశారని ఎమ్మెల్యే ఏలూరి సమగ్ర సమాచారాన్ని ప్రభుత్వం ముందు ఉంచారు. అక్రమాలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదని భీష్మించారు. పర్చూరు నియోజకవర్గంలో ఓట్ల తొలగింపు కోసం గంపగుత్తగా ఫాం-7 దరఖాస్తులు చేశారని, 24 వేల ఓట్లను ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తొలగించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు హోంమంత్రి అనిత, డిజిపి లను స్వయంగా కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఫిర్యాదుతో స్పందించిన ప్రభుత్వం పర్చూరులో 24 వేల ఫాం-7 దరఖాస్తులు పెట్టడంపై సిట్ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పూర్తి విచారణాధికారాలను సిట్?కు అప్పగించింది.

**రాష్ట్రవ్యాప్తంగా సంచలనం....**

పర్చూరు నియోజకవర్గంలో 24 వేల ఓట్ల ను తొలగించేందుకు అప్పటి అధికార పక్షం పెద్దలు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. అయితే ఎమ్మెల్యే ఏలూరి వైసీపీ ప్రభుత్వ అక్రమాలను ఎండగడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని పెద్ద ఎత్తున ఎమ్మెల్యే ఏలూరి పోరాటం సాగించారు. అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారని, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఏలూరి ఫిర్యాదు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అధికార పక్షం షాప్ కిందనీరులా అధికార దాహంతో ఓట్లను తొలగిస్తుందని పేర్కొనడంతో అన్ని నియోజకవర్గాల్లో నేతలు అప్రమత్తమయ్యారు. దీంతో వైసిపి అక్రమాలకు అడ్డుకట్ట పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే ఏలూరి పోరాటపటిమను కొనియాడారు.

**కుట్రలను ఛేదించి అఖండ మెజారిటీ...**

వైసిపి నేతల పన్నాగాన్ని పసిగట్టిన ఎమ్మెల్యే ఏలూరి ప్రజలందరినీ చైతన్యం చేస్తూ న్యాయపోరాటం దిశగా అడుగులు వేశారు. అక్రమ ఓట్ల తొలగింపు వ్యవహారంలో అధికార పార్టీకి తొత్తులుగా మారిన పలువురు అధికారులను సస్పెండ్ చేసే వరకు ఉద్యమించారు. ఎన్ని ఇబ్బందులు గురిచేసిన ఎక్కడ వెనకడుగు వేయకుండా ప్రజలతో మమేకమవుతూ ప్రజలను చైతన్యం చేయడంలో ఎమ్మెల్యే ఏలూరి సఫలీకృతులయ్యారు. ఎమ్మెల్యే ఏలూరిపై నమ్మకం విశ్వాసం... ముందుచూపు... అభివృద్ధి .. సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే ఏలూరిపై చేసిన కుట్రలను తిప్పుకొట్టి ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారు.

**సిట్ ఏర్పాటుతో వైసిపి నేతల వెన్నులో వణుకు...**

రాష్ట్ర ప్రభుత్వం పర్చూరు నియోజకవర్గంలో ఫాం-7 దరఖాస్తుల అక్రమ వ్యవహారంపై సిట్ బృందం ఏర్పాటు చేయడంతో వైసిపి అక్రమార్కుల వెన్నులో వణుకు పుడుతుంది. ఫాం-7 దరఖాస్తులు చేసిన పలువురులో భయాందోళన మొదలైంది. అధికార మదంతో అక్రమార్కుల మాట విని నిజమైన ఓటర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించేందుకు దరఖాస్తులు చేశారు. త్వరలో అక్రమార్కులపై సిట్ పంజా విప్పనుంది.

# శాశ్వత గృహాల లబ్ధిదారులు సకాలంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి

*ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం 2.0 ద్వారా శాశ్వత గృహాల మంజూరుకు సహకరించండి.*

*గ్రామ కంఠంలో పక్కా గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు పొజిషన్ సర్టిఫికెట్ అందజేయాలి.*

*సొంత స్థలాలలో గృహాలు నిర్మించుకొని లబ్ధిదారులు ఇళ్ల పట్టా లేదా ,రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేయాలి.*

*గిద్దలూరు హౌసింగ్ డిఈ షేక్ ఖదీర్ భాష.*



కొమరోలు పెన్ పవర్ మార్చి 4

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం 2.0 ద్వారా శాశ్వత గృహాలకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు తమ ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను త్వరలో అందజేసి గృహాల మంజూరుకు సహకరించాలని గిద్దలూరు హౌసింగ్ డి ఈ షేక్ ఖదీర్ భాష తెలిపారు.మంగళవారం ఆయన కొమరోలు హౌసింగ్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు.ఆ సందర్భంగా ఆయనను కలిసిన పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడుతూ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా అర్హులైన పేదలకు సొంత ఇంటి కలను సహకారం చేసేందుకు శాశ్వత గృహాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకున్నదని అన్నారు.సదరు పథకం ద్వారా శాశ్వత గృహాలను మంజూరు చేయాలని కోరుతూ అనేకమంది దరఖాస్తులు చేసుకున్నారని, అయితే సదరు దరఖాస్తుల వెంట లబ్ధిదారుల ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను కూడా సమర్పించవలసి ఉన్నదని అన్నారు. సదరు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెబ్ సైట్ లోపొందుపరిచినప్పుడే శ్వేత గృహాలు మంజూరు కాగలవని ఆయన తెలిపారు. ఓసి కులాల చెందిన లబ్ధిదారులు కేవలం ఆదయ సర్టిఫికెట్ మాత్రమే సమర్పించాలన్నారు, బీసీ ,ఎస్సీ ఎస్టీ కులాలు చెందిన లబ్ధిదారులు ఆదాయ సర్టిఫికెట్ తో పాటు కులధ్రువీకరణ పత్రాలు కూడా అందజేయవలసి ఉన్నదని ఆయన పేర్కొన్నారు .ఓసి, బిసి లబ్ధిదారులకు శాస్త్రగ్రహాలు నిర్మించుకునేందుకు 2.5 లక్షలు రూపాయలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని, అదేవిధంగా ఎస్సీ లబ్ధిదారులకు మరో 50 వేలు ,ఎస్టీ లబ్ధిదారులకు మరో 75 వేల రూపాయలను చొప్పున మంజూరు చేయనున్నట్లుగా ఆయన తెలిపారు. కావున శాశ్వత గృహాల కొరకు దరఖాస్తులు చేసుకునే లబ్ధిదారులు తాసిల్దార్ కార్యాలయం నుంచి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను పొంది త్వరలో హౌసింగ్ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు. శాశ్వత గృహాల మంజూరుకు అవసరమైన పొజిషన్ సర్టిఫికెట్ తాసిల్దార్ కార్యాలయం నుంచి తమకు అందగలవని ఆయన వివరించారు. గ్రామ కంఠస్థలంలో శాశ్వత గృహాలు నిర్మించుకోదలచిన లబ్ధిదారులు పొజిషన్ సర్టిఫికెట్ సమర్పించాలని సొంత స్థలాలలో శాశ్వత గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు తమ సొంత స్థలానికి సంబంధించిన పట్టా లేదా రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేయాలని వాటిని వెబ్సైట్లో పొందపరచవలసి ఉన్నదని ఆయన పేర్కొన్నారు .ఆ కార్యక్రమంలో కొమరోలు హౌసింగ్ ఏఈ జి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను

# వినియోగం లోకి తేవాలి

స్థానిక శిక్షణా కేంద్రంగా మారనున్న పామూరు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం

ఐ రాఘవరావు, పి చక్రధర్ రావు, జి సురేష్ బాబు( డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్)



పామూరు, పెన్ పవర్, మార్చి 04.

ప్రకాశం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల ప్రకారం పట్టణంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను స్థానిక శిక్షణ కేంద్రంగా మార్చే అవకాశం ఉన్నట్లు జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఐ. రాఘవరావు, పి చక్రధర్ రావు, జి సురేష్ బాబు లు తెలిపారు. స్థానిక చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నందు గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇన్చార్జి ఈవో పి ఆర్ డి జి. అరవింద రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక కేంద్రాన్ని శిక్షణ కేంద్రంగా అభివృద్ధి చేసి కనిగిరి డివిజన్ లోని అన్ని మండలాల హరిత రాయబారులు, ఎంపీడీవోలు, విస్తరణ అధికారులు, ఇంజనీరింగ్ సహాయకులు మొదలైన వారికి ఇంటి నుండి చెత్త సేకరణ ఆవశ్యకత గురించి, రెండవ దశ చెత్త విభజన గురించి ప్లాస్టిక్ వ్యర్ధముల నిర్వహణ గురించి ఎండ్ టు ఎండ్ కార్యక్రమం పనితీరుకు సంబంధించి శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నందు సదరు కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ఈ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచటం, ఆహ్లాదకర వాతావరణం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవి అరవింద రెడ్డికి వారు సూచించారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశానుసారం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జి రత్నకుమార్, డి ఆర్ పి లు, క్లాప్ మిత్రులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు









**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 03**

జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు.

పరీక్ష వ్రాసే విద్యార్థులు ఎలాంటి సెల్ పోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పరీక్షలు జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకున్నారు. పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నారు. పరీక్ష పూర్తయ్యేవరకు సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరపు నుండి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్దయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డయల్ 112/100 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266 కు సమాచారం అందించాలన్నారు.

## వైసీపీ నాయకులు రేగలగడ్డ పెద్ద మాలకొండయ్య మృతదేహానికి ఘన నివాళి



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 4**

చంద్రశేఖరపురం మండలం డి.జి.పేట పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు రేగలగడ్డ పెద్ద మాలకొండయ్య అనారోగ్యం కారణంగా మరణించారు. ఈ విషయం తెలుసుకొని డిజి పేట గ్రామంనకు కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ తండ్రి దద్దాల పెద్దమాల కొండయ్య ఈరోజు ఆయన మృతదేశాన్ని సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిజేశారు ఆయన మృతికి సంతాపం తెలిపి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు ఈ కార్యక్రమంలో వైసీపీ టియుసి జిల్లా అధ్యక్షులు మితికల గురవయ్య, మాజీ మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి. వాడ లక్ష్మిరెడ్డి సర్పంచ్ బొట్ల చిరంజీవి,మేకల బాలు,పి.ఆదినారాయణ,సిహెచ్. శ్రీనివాసులు,ఎం అటేల్,బి.మాలకొండయ్య,కుపారం,ఆర్. పెద్ద నరసింహులు,సిహెచ్. చిన్న తిరుపతయ్య, మితికల వెంకట్, ఈర్ల శ్రీను, కంటూ కేశవ, మోటు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## పోలీస్ స్టేషన్ కు సీసీ కెమెరాలను బహుకరించిన టిడిపి నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 4**

రాచర్ల పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఎస్సై కోటేశ్వరరావు కు స్థానిక టిడిపి నాయకులు సీసీ కెమెరాలను బహుకరించారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ దామోదర్ ఇచ్చిన పిలుపుతో రాచర్ల టిడిపి అధ్యక్షులు యోగానంద ఆధ్వర్యంలో టిడిపి నాయకులు అందరూ కలిసి 10 సీసీ కెమెరాలు ఎస్ఐ కోటేశ్వరరావుకు అందించారు. ఈ సీసీ కెమెరాల ను రాచర్ల పట్టణ పరిసర ప్రాంతాలలో ఏర్పాటుచేసి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూస్తామని ఎస్ఐ తెలిపారు. సీసీ కెమెరాలు అందించిన టిడిపి నాయకులకు రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థిని విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



**పెన్ పవర్, తర్లుపాడు, మార్చి 04:**

తర్లుపాడు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక (హిందూ) పాఠశాలలో చదువుతున్న 110 మంది విద్యార్థిని విద్యార్థులకు వేసవి దృష్ట్యా పెరుమాళ్ల బాలమోహన్ తండ్రి పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు13వ వర్ధంతి జ్ఞాపకార్థంగా పిల్లలకు వాటర్ బాటిల్స్ మరియు స్వీట్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటమాల మస్తానయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పఠాన్ ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటమాల మస్తానయ్య మాట్లాడుతూ పెరుమాళ్ళ బాల మోహన్ తన తండ్రి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలకు సహాయం చేయడం గొప్ప కార్యమని, ఎల్లవేళలా ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే సంకల్పంతో పెరుమాళ్ళ బాలామోహన్ సేవా దృక్పథంతో సహాయ సహకారాలు చేసేందుకు చొరవ చూపిస్తూ మానవత్వం బతికే ఉందని నిరూపిస్తున్నారని అభినందించారు. అనంతరం ఎస్ఎంసి చైర్మన్ పఠాన్ ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ పెరుమాళ్ళ బలమోహన్ వారి తండ్రి కీర్తిశేషులు పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం మన పాఠశాల విద్యార్థులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని 3500/- రూపాయలు విలువ చేసే వాటర్ బాటిల్స్ ని, స్వీట్స్ ను ఉచితంగా పంపిణీ చేయడం చాలా సంతోషించదగ్గ విషయం అని, వారి సేవలను కొనియాడారు. తదనంతరం కీర్తిశేషులు పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని బోధనా సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మస్తానయ్య , పాఠశాల చైర్మన్ పఠాన్ ఫిరోజ్ ఖాన్, ఫిజియోథెరపీ డాక్టర్ కోటేశ్వరరావు, వాసవి వనిత క్లబ్ సభ్యురాలు రంగ రత్నమ్మ,ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి, విజయ లక్ష్మి, వనిత జ్యోతి, వెంకటేశ్వర్లు, మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 6వ తేది లోపు పంట నమోదు చేసుకోవాలి

**మండల వ్యవసాయధికారి బి.సంపత్ కుమార్**





**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 4**

రబీ సీజన్లో సాగు చేసినటువంటి పంటలు పంట నమోదు చేయుటకు మార్చి 6 చివరి తేదీని మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ తెలిపారు, చంద్రశేఖరపురం మండలంలోని ఏకునాంపురం మరియు ఉప్పలపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో సాగు చేసినటువంటి రాగి వరి మొక్కజొన్న పంటలను పరిశీలించారు మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును గమనించడం జరిగింది నివారణ గాను ఎమామేక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు ఎకరాకి పిచికారి చేయవలెనని తెలిపారు మొక్కజొన్న పంటలో తీసుకోవలసినటువంటి సమగ్ర యాజమాన్య పద్ధతులు గురించి వివరించడం జరిగింది అలాగే వరి పంటలో కాండం తొలుచు పురుగు గమనించడం జరిగింది దీని నివారణకు తీసుకోవలసినటువంటి సమగ్ర సస్యరక్షణ యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించడం జరిగింది అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ రవి సీజన్లో సాగు చేసినటువంటి పంటలకు పంట నమోదు మరియు ఈ కేవైసీ మార్చి 6 వ తేదీ లోపల చేపించుకోవాలని తెలిపారు ఖరీఫ్ సీజన్లో కంది వేసినటువంటి రైతులు మద్దతు ధరకు అమ్ముకోవడానికి సీఎం యాప్ నందు రైతు సేవ కేంద్రం లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు రాబోయే కాలంలో వ్యవసాయ అనుబంధ శాఖలలో ఏ పథకం రావాలన్నా కూడా తప్పనిసరిగా రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఉండాలని తెలిపారు.ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకోనటువంటి రైతులు రైతు సేవ కేంద్రం నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన కలుగు ప్రయోజనాలను గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్ వెంకట్ రెడ్డి మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్**

**పొదిలి, పెన్ పవర్ మార్చి 4**

ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు మంగళవారం నాడు మండలంలోని ఆముదాలపల్లి, అన్నవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని రైతులతో వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ సమావేశమై, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు త్వరలో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు మండలంలో ఇప్పటివరకు 6,190 మంది రైతులు గుర్తింపు సంఖ్య పొందడం జరిగిందన్నారు ఇంకా 40 శాతం వరకు రైతులు విశిష్ట సంఖ్య పొందాల్సి ఉందని వ్యవసాయ అధికారి జైనులబ్దిన్ చెప్పారు రబీలో సాగు చేసిన పంటల గురించి రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని ఆయన సూచించారు అటువంటి రైతులకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందే అవకాశం ఉంటుందని వ్యవసాయ అధికారి జైను, లాబ్దిన్ చెప్పారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఇంటర్ ఫస్టియర్ ఇంగ్లీష్ పేపర్ పరీక్షకు

# 11 మంది విద్యార్థులు గైర్హాజారు

**కొమరోలు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు.**

**పరీక్ష కేంద్ర నిర్వహణ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు.**

**ఈనెల 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ.**

**పరీక్షా కేంద్ర చీఫ్ సూపరిండెండెంట్ ఎస్ ప్రభాకర్. డిపార్ట్మెంటల్ అధికారి చెన్నయ్య.**






**కొమరోలు పెన్ పవర్ మార్చి 4**

కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ కు 11 మంది విద్యార్థులు గైర్హాజారు అయ్యారని పరీక్షా కేంద్ర చీఫ్ సూపర్డెంట్ ఎస్.ప్రభాకర్, డిపార్ట్మెంటల్ అధికారి బిసిహెచ్ చెన్నయ్య తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు .సదరు పరీక్షా కేంద్రంలో కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదువుతున్న విద్యార్థులు, శ్రీ ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు, రాజుపాలెం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు చేశారు. పరీక్షా గదులలో, ఆఫీస్ గది, కళాశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. సీసీ కెమెరాలు పరివేక్షణలో పరీక్షలు సజవుగా ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని వారు చెప్పారు. కొమరోలు ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పవన్ కుమార్ పరీక్షా కేంద్ర వెలుపల హెడ్ కానిస్టేబుల్ నారాయణ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. శనివారం మొదటి సంవత్సరం విద్యార్థులకు తెలుగు పరీక్ష నిర్వహించామని, సోమవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలుగు పేపర్ పరీక్ష నిర్వహించామన్నారు .రెండు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగాయన్నారు. కాగా మంగళవారం మొదటి సంవత్సరం తెలుగు పేపర్ పరీక్ష నిర్వహించామని ,ఆ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి సత్య రామిరెడ్డి ఆధ్వర్యంలో స్క్వాడ్ బృందం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి తనిఖీలు చేసి పరీక్షా కేంద్ర నిర్వహణ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసినట్లుగా వారు చెప్పారు. మంగళవారం మొదటి సంవత్సరం పరీక్ష రాసేందుకు 244 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, వారిలో 11 మంది గైర్హాజరయ్యారని, గైర్హాజరైన 11 మంది మూడు కళాశాలలో చెందిన విద్యార్థులని వారు చెప్పారు. మంగళవారం 10 గదులను ఏర్పాటు చేశామని, 11 మంది ఇన్విజిలేటర్లను నియమించమన్నారు. తమ పరీక్షా కేంద్రానికి ఆరు మంది లెక్చరర్లతోపాటు మరో ఎనిమిది మంది ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా కేటాయించారని, అయితే వారిలో పరీక్షల నిర్వహణకు అవసరమైన వారిని రోజువారీగా కేటాయించుకుంటూ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 15 వరకు జరుగనున్నాయని వారి పేర్కొన్నారు.

# జగనన్న కాలనీల రోడ్ల నాణ్యత పై తనిఖీలు

గ్రావెల్ రోడ్ల కొలతలు, నాణ్యతను తనిఖీ చేసిన క్వాలిటీ కంట్రోల్ అధికారుల బృందం.

ఎం బుక్ లలో రికార్డు చేసిన వివరాలు ఆధారంగా రోడ్ల పరిశీలన

కొమరోలు మండలంలో 12 రోడ్ల తనిఖీ -క్వాలిటీ కంట్రోల్ అధికారి, గిద్దలూరు హౌసింగ్ డి ఈ షేక్ ఖదీర్ భాష.







**కొమరోలు పెన్ పవర్ మార్చి 4**

కొమరోలు మండలంలోని జగనన్న లేఅవుట్లలో ఉపాధి హామీ పథకం నిధులతో ఏర్పాటుచేసిన గ్రావెల్ రోడ్ల నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు .కొమరోలు మండలంలోని జగనన్న కాలనీ లేఅవుట్లలో గతంలో 12 గ్రావెల్ రోడ్లు ఉపాధి హామీ పథకం నిధులతో ఏర్పాటు చేశారు .ఆ మేరకు ఎం బుక్ లలో వివరాలు నమోదు చేశారు .అయితే సదరు జగనన్న కాలనీలలో ఏర్పాటుచేసిన గ్రావెల్ రోడ్ల నాణ్యతను తనిఖీ చేసి వివరాలు వెల్లడించవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు కొమరోలు మండలంలో పర్యటించి గ్రావెల్ రోడ్లను తనిఖీ చేశారు. క్వాలిటీ కంట్రోల్ బృందం లో గిద్దలూరు హౌసింగ్ డిఈ షేక్ హదీర్ భాష టీం లీడర్ కాగా కంభం హౌసింగ్ ఏఈ వి వంశీకృష్ణ ,కంభం వెలుగొండ ప్రాజెక్ట్ ఇరిగేషన్ ఏఈ డి.వి నారాయణ, అర్ధవీడు హౌసింగ్ ఏఈ రహమతుల్లా సభ్యులుగా పాల్గొన్నారు . వారు మొదట కొమరోలు లోని ఉపాధి హామీ పథకం కార్యాలయానికి వచ్చి జగనన్న కాలనీ లేఔట్ లో ఏర్పాటుచేసిన గ్రావెల్ రోడ్లకు సంబంధించిన రికార్డులు, ఎం బుక్ లను పరిశీలించారు. వాటి ఆధారంగా లేఔట్లకు వెళ్లి గ్రావెల్ రోడ్లను తనిఖీ చేశారు .రోడ్డు పొడవు, వెడల్పు, మందం, నాణ్యత తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఈసీ కోటిరెడ్డి, టి ఏ శ్రీనివాసులు, పలువురు ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్యక్రమంలో కదిరి పార్థసారథి



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 4**

చంద్రశేఖరపురం మండలం లోని కిష్టంనాయునిపల్లె గ్రామానికి చెందిన తులాబందుల చిన గురవయ్య దశ దిన కర్మ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం కదిరి బాబురావు విద్యాసంస్థలు సెక్రటరీ - కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని చిన గురవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ ఫార్మసీ యండి చలమయ్య నాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బోయళ్ళ నారాయణ రెడ్డి,కదిరి రమణయ్య చెరుకుపల్లి వెంకటరెడ్డి ఉప సర్పంచ్ టి బాబురావు,పట్నం తిరుపతయ్య సంగిశెట్టి పీరయ్య ,మాజీ ఎంపీటీసీ యం. కాశిరెడ్డి యం. నారాయణ రెడ్డి ,కుక్కా తిరుపతయ్య,తులాబందుల శ్రీను,బి.టి.రెడ్డి,హనుమంతరావు,తదితరులు పాల్గొన్నారు.

## శాకవరం గ్రామంలో పొగాకు క్షేత్ర దినోత్సవం






**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 4**

పొగాకు బోర్డు కందుకూరు రెండవ వేలం కేంద్రం పరిధిలోని మండలంలోని శాఖవరం గ్రామంలో సిరి మరియు ఎఫ్ సిఆర్ -15 వంగడాల మద్య ఉత్పత్తి, నాణ్యత లో పోలిక అనే అంశం పై రైతులకు , సిబ్బంది కి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ అడుగు ఆకులు వదిలేసి పక్వానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలి అని అన్నారు. ఆకు అల్లిక సమయం లో టార్పాలిన్ పట్టలు విడిగా వాడాలన్నారు. గ్రేడింగ్ సమయం లో బుట్టలను అందు బాటులో ఉంచుకొని అన్యపదర్ధాలను అందులో వేయాలని చెప్పారు. బ్యారన్ లో క్యూరో మీటర్ వాడాలని దీనివలన అగ్ని ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు. ఇంకా బ్యారెన్ లో క్యురింగ్ సమయం లో తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రత్తలు గురించి తెలియజేశారు. క్యూరింగ్ ల వారీగా పొగాకు మండెలు పెట్టుకోవాలి అని ఈ సంవత్సరం గ్రేడ్ లు వారీగా మార్కెట్ ఉంటుందని చెప్పారు. కాబట్టి బేల్స్ కూడా అలానే కట్టుకోవాలి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఐటిసి వేంకటేశ్వర రావు ,జిపిఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాస రావు, పొగాకు బోర్డు సిబ్బంది, మరియు రైతులు పాల్గొన్నారు..

# ఇంటర్మీడియట్ ప్రధమ సంవత్సరం ఆంగ్ల పరీక్ష కు భారీగా గైర్హాజారు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చ్ 4**

గిద్దలూరు పట్టణంలో ని మూడు పరీక్షా కేంద్రాల్లో మంగళవారం నాడు ఇంటర్మీడియట్ ప్రధమ సంవత్సరం ఆంగ్ల పరిక్ష ను నిర్వహించారు. జనరల్ ,ఒకేషనల్ విద్యార్థులు పరీక్ష కు హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కానీ మూడు కేంద్రాల్లో 933 మంది పరీక్షలు రాయవలసి ఉండగా 819 మంది పరీక్షలు వ్రాసారు. ఇందులో 111 మంది గైర్హజారు కావటం విశేషం. జీవన జ్యోతి కళాశాలలో 367 మందికి 348 మంది పరీక్ష రాయగా 19 మంది గైర్హాజరు అయ్యారు.వివేకానంద జూనియర్ కళాశాల లో 300 మందికి 236 మంది పరీక్షలు రాయగా 64 మంది గైర్హాజరు అయ్యారు.సాహితీ జూనియర్ కళాశాల లో263 మందికి 28 మంది గైర్హాజరు కాగా 235 మంది పరీక్షలు రాశారు.మొత్తానికి మూడు సెంటర్లలో 111 మంది గైర్హాజారు అయ్యారు.ఈ పరీక్ష కేంద్రాల ను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం కె.సత్య రామి రెడ్డి, అశోక్ లు ,ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ పరీక్ష ల కు గిద్దలూరు స్టోరేజ్ పాయింట్ కస్టడీన్ గా అబ్బూరి అల్లురయ్య వ్యవహరిస్తుండగా సి ఎస్ లు గా ఐ ఎస్ విజయ శంకర్, ఎం.మురళీ కృష్ణ ,ఐ వి చంద్ర శేఖర్ రెడ్డి లు వ్యవహరించగా డిపార్ట్మెంట్ అధికారులు గా సుంకరి క్రిష్ణయ్య, ఆర్ శిరీషా కుమారి,వి పూర్ణ చంద్రుడు వ్యవహరించారు.మొదటి రోజు మార్చ్ ఒకటి న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రారంభం కాగా ఆ రోజు కూడా 111 మంది గైర్హాజరు అయ్యారు.సోమవారం నాడు ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభం అయ్యాయి.సోమవారం నాడు తెలుగు, సంస్కృతం,హిందీ పరీక్షల తో పాటు ఒకేషనల్ కోర్సు జనరల్ ఫౌండేషన్ కోర్సు పేపర్ 2 పరీక్షలు నిర్వహించబడ్డాయి.ఇంటర్ రెండవ సంవత్సరం లో పరీక్షా కేంద్రాల్లో 690 మంది పరీక్షలు రాయవలసి ఉండగా 638 మంది పరీక్షలు రాయగా 52 మంది గైర్హాజరు అయ్యారు.పట్టణం లో ని మూడు పరీక్ష కేంద్రాలను ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రాంతీయ ప్రర్యవేక్షణ అధికారి ఏ సిమెన్ విక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరు ను పరీక్షా కేంద్రాలోవిద్యార్థుల కోసం కల్పించిన వసతులు ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# "ఫార్మర్ రిజిస్ట్రీ "వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం

సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 4**

గిద్దలూరు మండలం అంబవరం, వెల్లుపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ మాట్లాడుతూ "ఫార్మర్ రిజిస్ట్రీ " వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము "ఫార్మర్ రిజిస్ట్రీ " కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని.దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్ ) కేటాయించటం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.అన్నారు గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టుపరిశ్రమ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారని. రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారన్నారు అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసలు బాటను కల్పించామన్నారు. భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు అర్హులని, నమోదు చేసేందుకు రైతు ఆధార్ సంఖ్య, పట్టాదారు పాసుబుక్, చరవాణి నంబర్ అవసరమన్నారు. దీనివలన రైతుకు ఎన్నోప్రయోజనాలున్నా యన్నారు. పీఎం కిసాన్ చెల్లింపులు .అన్నదాత సుఖీభవ పంటల భీమా పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీ పై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యం పై రాయితీ,పంట రుణాలు పెట్టుబడి సాయం. మొదలైనవి ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఉన్నవారికి అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభ అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి, సాంకేతిక వ్యవసాయాధికారి మహబూబ్ బాషా,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు ఖాసీం, సుభాని , రైతులు పాల్గొన్నారు.



## మూల రక్తకణాలు దానం చేసి పాప ప్రాణం కాపాడిన క్విస్ విద్యార్థి అభినందించిన యాజమాన్యం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 04**

క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ బీఎస్ రెండో ఏడాదిలో చదువుతున్న ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ దోనపాటి సుబ్బారెడ్డి ఒక నిండుప్రాణాన్ని నిలబెట్టారు. హైదరాబాద్ లోని బసవ తారకం ఆసుపత్రిలో క్యాన్సర్ పోరాడుతున్న ఆరేళ్ల చిన్నారి చికిత్స కోసం మూల రక్తకణాలను ఇచ్చి ప్రాణపాయ స్థితి నుంచి బయటపడేశారు. సుబ్బారెడ్డి చేసిన ఈ మంచి పనిని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి, అభినందించారు. సుబ్బారెడ్డి తన రక్తకణాలను ఇచ్చేందుకు ఒప్పుకున్న అతని తల్లిదండ్రులు వెంకటరత్తమ్మ, నరసారెడ్డిని కూడా కల్యాణ్ చక్రవర్తి అభినందించారు. ఇలాంటి అవకాశం చాలా అరుదుగా దక్కుతుందని అది సుబ్బారెడ్డికి దక్కిందని అన్నారు. ఈ విషయంపై అవగాహన కలిగి, హైదరాబాద్ వెళ్లి డొనేట్ చేసి రావడం గొప్ప విషయం అని కొనియాడారు. రక్తకణాలను దానం చేసిన సుబ్బారెడ్డికి ధాత్రి బ్లడ్ స్టెమ్ డొనేషన్ వారు ప్రశంస పత్రం అందించారు. సుబ్బారెడ్డి కి క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వై.వి. హనుమంతరావు, సీఎస్ బీఎస్ హెచ్ వోడీ డాక్టర్ సునితారాణి అభినందించారు. కార్యక్రమంలో క్విస్ కళాశాల కల్చరల్, ఎన్ ఎస్ ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, ఎన్ ఎస్ ఎస్ కో - ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం గంగదేవిపల్లిలో





**దొనకొండ మార్చి 04 పెన్ పవర్**

అంతర్జాతీయ మహిళదినోత్సవం లో భాగంగా మంగళవారం మండలం లోని గంగదేవిపల్లి గ్రామం లో ఐసిడిఎస్ ఆధ్వర్యము లో మహిళ దినోత్సవం నిర్వహించడం జరిగినది .ఇద్దరు ఆడపిల్లలకు జన్మదినోత్సవం నిర్వహించడం జరిగినది ఆరోగ్యవంతమైన తల్లులకు చిరుదాన్యాలతో అన్ని ఆహార పదార్థాలు తయారు చేసినవి తల్లులకు ఇవ్వడం అయినది కిశోరి బాలికలకు తల్లులకు సిహెచ్ఓ దేవి మాట్లాడుతూ ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యం గా వుంటారు అందరు అన్ని పోషకాలు వుండే ఆహారం తీసుకోవాలి అని తెలియపరచినారు ఏఎన్ఎం స్వరాజ్య లక్ష్మి ఆహారం తో పాటు వ్యక్తి గత పరిశుభ్రత ఉండాలి రక్తహీనత రాకుండా ఉండాలి అంటే ఆహారం తో పాటు ఐరన్ మాత్రలు తీసుకోవాలి ప్రతి గర్భవతులు, బాలింతలు తీసుకోవాలి అని తెలియజేయడమైనది అంగన్వాడి సూపర్వైజర్ సిహెచ్ .. అంగన్వాడి సూపర్వైజర్ సిహెచ్.సుభాషిణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో గుడ్లు పాలు బాలసంజీవని కిట్ పార్టీఫైడ్ రైస్ దళ్ ఆయిల్ అవి గర్భవతులు బాలింతలు వాడాలి ,ఎక్కువ ఆకుకూరలు తినాలి అని తెలియపరచినారు .యాక్టీవ్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి, అంగన్వాడి కార్యకర్ మదర్స్ పాఠశాలలో అందరు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ఆధునిక యుగాన్ని ఆందోళనకు గురి చేస్తున్న సైబర్ క్రైమ్

### సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి...
### ఆన్లైన్ లావాదేవీలకు దూరంగా ఉండండి...
### హైటెక్ దోపిడీని అరికట్టేందుకు అధికారులు చర్యలు చేపండి
### "చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 4:**

"సైబర్ క్రైమ్" ఆధునిక యుగాన్ని ఆందోళనకు గురి చేస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ లావాదేవీలకు కూడా దూరంగా ఉండాలని తెలియజేశారు. సైబర్ నేరస్థులు మీ డబ్బు కంటే ముందు మీ మనసును హ్యాక్ చేస్తారని ఆయన హెచ్చరించారు. ఇటీవల సైబర్ మోసాలు పెచ్చు మీరుతున్న నేపథ్యంలో.., ఢిల్లీ పార్లమెంట్ సమావేశాలలో కూడా ఈ విషయం చర్చకు రావడంతో ... మంగళవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఢిల్లీలో స్పందించారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో సైబర్ మోసాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సైబర్ క్రైమ్ మహమ్మారికి ఆజ్యం పోసే మానసిక ఉచ్చులు, హైటెక్ దోపిడీలు, డిజిటల్ మోసాలను బట్టబయలు చేయాలని సూచించారు. డిజిటల్ యుగంలో, సౌలభ్యం రాజుగా ఉన్న ఈ సమయంలో, సైబర్ నేరస్థులు ప్రతి దుర్బలత్వాన్ని ఉపయోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని,. ఆన్‌లైన్ షాపింగ్ నుండి బ్యాంకింగ్ వరకు, మన జీవితాలు సాంకేతికతతో లోతుగా ముడిపడి ఉందని తెలియజేశారు. ఇది సైబర్ మోసాన్ని ఎప్పుడూ ఉండే ముప్పుగా మారుస్తుందని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు.., భారతదేశంలోనే, 1.5 మిలియన్లకు పైగా సైబర్ నేర కేసులు నమోదయ్యాయని వివరించారాయన..వీటిలో 60% ఆర్థిక మోసాలతో ముడిపడి ఉన్నాయనీ.., అయినప్పటికీ, ఈ గణాంకాల వెనుక నిజమైన వ్యక్తులు కూడా ఉన్నారన్నారనీ ఉదహరించారు. భారతదేశం ఆర్థిక సైబర్ మోసాలకు నిలయంగా మారిందని అంతర్జాతీయంగా వెల్లడైన నేపథ్యంలో, 2023లోనే 1.13 మిలియన్ కేసులు నమోదైన విషయాన్ని భారత ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. దాదాపు 200,000 కేసులతో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని, ఆ తర్వాత మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, హర్యానాలు ఉన్నాయని లోక్‌సభ ఇచ్చిన సమాధానంలో వెల్లడైందని ఆయన తెలిపారు.డిజిటల్ స్కామ్‌లలో ప్రధానంగా డబ్బు దొంగతనం జరుగుతుండగా, కొంతమంది బాధితులను లాభదాయకమైన ఉద్యోగ ఆఫర్ల ముసుగులో విదేశాలకు భౌతికంగా రవాణా చేస్తున్నారనీ.., ఇది డిజిటల్ బానిసత్వం అని పిలువబడే భయంకరమైన వాస్తవమన్నారు. సైబర్ నేరస్థుల అధునాతనత ఆందోళనకరమైన స్థాయికి చేరుకుందని.,, అప్రమత్తత మన గొప్ప రక్షణగా మారిందన్నారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (%ఏఅ।%) లావాదేవీలు ప్రధాన లక్ష్యంగా మారుతున్నందున, అవగాహన చాలా కీలకమన్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో %ఏఅ।% మోసం కేసులు 95,000 దాటాయని, రికవరీ రేట్లు 2% నుండి 8% వరకు తక్కువగా ఉన్నాయని నివేదికలు సూచిస్తున్నాయన్నారు. డిజిటల్ యుద్ధభూమి నేరస్థులకు అనుకూలంగా ఉందనీ, అయితే విజ్ఞతతో వ్యవహరిస్తే డిజిటల్ మోసాలను తిప్పి కొట్టగలమన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 4:**

బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో పిట్టలవానిపాలెం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఖాజీపాలెంలోని డాక్టర్ డి.ఎస్. రాజు జూనియర్ కళాశాలలను మంగళవారం బాపట్ల అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ స్వయంగా తనిఖీ చేసి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసినారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా అధికారులు పటిష్ట మైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలు రాసేందుకు వచ్చే విద్యార్థులు పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందిని తప్ప ఇతరులను అనుమతించ వద్దని అధికారులకు తెలిపారు. ఎవరైనా పరీక్షా కేంద్రాల వద్ద అనుమనాస్పదంగా సంచరిస్తూ వుంటే వెంటనే వారిని విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాశాలల చుట్టుపక్కల ప్రాంతాలలో తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. పరీక్ష ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు తగిన ముందస్తు భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తున్నామన్నారు. ఏ విధమైన మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. పరీక్షలు ప్రారంభమైనప్పటి నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రాల దగ్గరలో ఉన్న ఇంటర్నెట్ సెంటర్లను, జిరాక్స్ దుకాణాలను తెరవరాదని నిర్వాహకులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద చుట్టుపక్కల ఎవరు వేచి ఉండవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు చందోలు ఎస్సై స్వామి శ్రీనివాస్ ఇతర అధికారులు సిబ్బంది ఉన్నారు.

# పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 4:**

నూతన కృష్ణ - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తున్నాను అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల నియోజకవర్గం నుండి ఎన్డీఏ అభ్యర్థికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ప్రతి ఒక్క పట్టభద్రునికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.ఈ ఘన విజయంతో ఇక ముందు జరగబోయే ఏ ఎన్నికలోనైనా కూటమి అభ్యర్థుల విజయం తథ్యం.ఎందుకంటే రాష్ట్ర ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుని ప్రతి నియోజకవర్గానికి రాష్ట్రంలో అవసరమైన నిధులను సమకూరుస్తూ అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న రథసారథి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి సాధ్యం కానిది ఏదీ లేదు. నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం. ఉమ్మడి కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలకు,మద్దతుగా నిలిచిన పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలియజేశారు.

# పట్టభద్రులు అభివృద్ధికి పట్టం కట్టారు ఆలపాటి రాజేంద్రప్రసాద్..

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 4**

33నియోజకవర్గాలలోని 2లక్షల44వేల ప్రట్టభద్రులుఇచ్చిన విజయం గా నేను భావిస్తున్నాను.. నా విజయానికి కృషిచేసిన నాయకులు ఓటర్లు40శాతం మందిపట్టభద్రులుతొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకోవడం గమనార్హం... ఈ ఎన్నికల్లో ఓటర్లుగా మధ్య వయస్కులు ఎక్కువగా ఉండటం సంతోషంగా ఉంది. నాపై అసత్య ప్రచారాలు ఆరోపణలు చేసిన ప్రత్యర్థులు కు పట్టభద్రుల గుణపాఠం చెబుతారని ఊహించిన విషయమే. వైసీపీ 5సం. ల తరుణంలో పరిశ్రమలు పెట్టాలన్నా భయపడే పరిస్థితి నుంచి పరిశ్రమలు పెట్టె స్థాయికి వచ్చాం. విద్యావిధానాన్ని వైసీపీ సర్వనాశనం చేసింది, అది అందరికి తెలిసిన విషయమే. గతంలో మంత్రిగా చేసిన తరుణంలో కలుషిత రాజకీయాలను పక్కకు నెట్టి పరిపాలన సాగించాము. వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులు కు సామాజిక న్యామం చేయలేదు, గౌరవం ఇవ్వలేదు. వైసీపీ చేసిన తప్పులకు విశ్వవిద్యాలయం లలో రాజకీయ రంగులు పులిపి సర్వనాశనం చేశారు. ప్రతిపక్షాలు ఎండుతాకులు మీద నడుస్తూ శబ్దం రాకుండా వుంటాలని చూస్తున్నారు అది సాధ్యపడే విషయం కాదు అని గుర్తు చేశారు. శాసనమండలి లో గళం విప్పుతాను, విద్యాశాఖ మంత్రి గురించి వైసీపీ నేతలు అవాకులు చవాకులు వెళుతున్నారు చివరకు మసై పోతారాని హెచ్చరించారు... కూటమి ఇచ్చిన గెలుపు ఎమ్మెల్సీ అని ధన్యవాదాలు తెలిపారు... 27వేల మంది పట్టభద్రుల ఇన్ వ్యాల్యూడ్ఓటర్లు ఉండటం బాధాకరం.. రాజకీయాలలో పదవులు ముఖ్యం కాదు ప్రజాసేవే ముఖ్యం అని సూచించారు.



# చందోలు మేజర్ పంట కాల్వను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 4:**

పంట కాల్వలో వేసిన చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని పంచాయతీశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పిట్టలవానిపాలెం మండలం చందోలు వద్ద మేజర్ కాల్వను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. పంట కాల్వను పూడ్చేలా చెత్తను వేస్తున్నారని పంచాయతీ అధికారులను కలెక్టర్ మందలించారు. పర్యావరణం దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. దిగువ ప్రాంతంలో పదివేల ఎకరాలకు సాగునీరు వెళ్లాల్సి ఉండగా చెత్త వేయడంతో కాల్వ పూడిపోతుందన్నారు. తద్వారా పర్యావరణం దెబ్బతింటుందని, ప్రజలకు నష్టం వాటిల్లుతుంటే పట్టించుకోరా అంటూ నిలదీశారు. డంపింగ్ యార్డ్ కొరకు కేటాయించిన స్థలంలో చెత్త వేయనివ్వడం లేదని, కొందరు కోర్టులో కేసు వేశారని పంచాయతీ సెక్రెటరీ, ఉప తహసిల్దార్ లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. డంపింగ్ యార్డ్ స్థలం లేక రహదారి పక్కనే ఉన్న కాల్వలో వేయాల్సి వచ్చిందని కలెక్టర్ కి తెలిపారు. సమీపంలోని స్మశాన స్థలం, మిగిలిన కాళీ స్థలాలపై కలెక్టర్ ఆరా తీశారు. యుద్ధ ప్రాతిపదికన చెత్త తొలగించాలని పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తక్షణమే భూమి సర్వే చేసి 50 సెంట్లు భూమిని ఎస్ డబ్ల్యూ పి సి కి కేటాయించాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడం లేదని, పంచాయతీ అధికారుల పర్యవేక్షణ కొరబడిందన్నారు. నూతనంగా కేటాయించే స్థలంలో చెత్త సంపద కేంద్ర ఏర్పాటు చేయాలన్నారు. ఇకనుంచి చెత్త బయట కనపడరాదని హెచ్చరించారు. పంట కాల్వలను ఆక్రమిస్తూ చెత్త వేయడంపై జలవనరుల కాల్వల అధికారులను ప్రశ్నించారు. పర్యావరణం దెబ్బతింటుంటే చూస్తూ ఊరుకుంటారా అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్వలో చెత్త వేయరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు, పనుల మంజూరుపై అధికారికంగా ఉత్తర్వుల రాగానే కాల్వలో గుర్రపు డెక్క వెంటనే తొలగించాలన్నారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జల వనరుల కాల్వల పర్యవేక్షణ ఈఇ మురళి కృష్ణ, ఆర్డీవో పి గ్లోరియా, ఆర్ అండ్ బి డిఈ అరుణ కుమారి, తదితరులు ఉన్నారు.

## శ్రీ భగళాముఖి అమ్మవారి దేవస్థానంలో భగళాముఖి అమ్మ వారిని దర్శించుకున్న కలెక్టర్







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 4:**

శ్రీ భగళాముఖి అమ్మవారి దేవస్థానంలోని భగళాముఖి అమ్మ వారిని జిల్లా కలెక్టర్ జై వెంకట మురళి మంగళవారం దర్శించుకున్నారు. ప్రాచుర్యం పొందిన దేవస్థానం కావడంతో కలెక్టర్ అక్కడికి చేరుకున్నారు. శ్రీ భగళాముఖి అమ్మవారి దేవస్థానంలో భగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆర్డీవో పి గ్లోరియా, ఆర్ అండ్ బి డిఈ అరుణ కుమారి, తదితరులు ఉన్నారు.

## పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 4:**

నూతన కృష్ణ - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల నియోజకవర్గం నుండి ఎన్డీఏ అభ్యర్థికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ప్రతి ఒక్క పట్టభద్రునికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ ఘన విజయంతో ఇక ముందు జరగబోయే ఏ ఎన్నికలోనైనా కూటమి అభ్యర్థుల విజయం తథ్యం. ఎందుకంటే రాష్ట్ర ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుని ప్రతి నియోజకవర్గానికి రాష్ట్రంలో అవసరమైన నిధులను సమకూరుస్తూ అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న రథసారథి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి సాధ్యం కానిది ఏదీ లేదు. నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం. ఉమ్మడి కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలకు,మద్దతుగా నిలిచిన పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలియజేశారు.

## ఇంకొల్లు వెలుగు ఆఫీసులో 'డిబెట్'

**ఇంకొల్లు,పెన్ పవర్,మార్చ్ 04**

మహిళా సాధికారిక వారోత్సవాల్లో భాగంగా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మంగళవారం ఇంకొల్లులోని వెలుగు ఆఫీసులో 'డిబెట్' కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై జి.సురేష్ పాల్గొని ప్రస్తుతం సమాజం, వర్క్ ప్లేసులో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై అవగాహన కల్పించారు. డీపీఎం లక్ష్మణాచారి, ఏపీఎం అనురాధ, సీసీ అంజిరెడ్డి, రాజశేఖర్, మహిళలు పాల్గొన్నారు.





# పట్టణ పారిశుద్ధ్యం పై ఆలసత్వం వద్దు సచివాలయ కార్యదర్శులకు సూచించిన కమిషనర్ జి రఘునాథరెడ్డి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 4:**

బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డుల నందు ఈ రోజు ఉదయం మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. సూర్యలంక రోడ్డు నందు పారిశుద్యం విషయమై సిబ్బంది తో మాట్లాడారు. రోడ్లపై ఎక్కడ కూడా చెత్త నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. వార్డుల నందు డ్రైనేజీ పూడికలు చేపట్టాలన్నారు. దోమల నివారణకు ఫాగ్గింగ్ ప్రతిరోజు చేయాలనీ చెప్పారు. ప్రధాన రోడ్లపై,వార్డుల నందు పారిశుద్యం విషయమై సచివాలయ పారిశుధ్య కార్యదర్శులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలను వేరుచేసి ఇచ్చేలా మరియు హోమ్ కంపోస్టింగ్ తయారీ విధానం దాని వలన కలిగే ప్రయోజనాలను గూర్చి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధం పై మాట్లాడుతూ దుకాణదారులు ప్లాస్టిక్ అమ్మకాలు నిలిపివేయాలన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లతో మాట్లాడుతూ ప్లాస్టిక్ పై నిత్యం తనిఖీలు చేయాలనీ ఆదేశించారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ ను నిషేదించి గుడ్డ సంచులను ఉపయోగించాలని అన్నారు. జమ్ములపాలెం రోడ్డు లోని మునిసిపల్ డంపింగ్ యార్డు ను పరిశీలించిన ఆయన అక్కడి సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద గల చంద్రకళా పార్కు సుందరీకరణ పనులను పరిశీలించిన ఆయన ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. వారి వెంట పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

# ఆలపాటి గెలుపు పై కూటమి నాయకులు సంబరాలు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 4:**

కర్లపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో నా జరిగిన కృష్ణ గుంటూరు జిల్లాల అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 82320 అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేయడం జరిగింది మండల పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతి రావు, కర్లపాలెం జడ్పీటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి, యేట్రవారి పాలెం సర్పంచ్ చీరాల శ్రీనివాస రెడ్డి టిడిపి నాయకులు మద్దాల ముసలయ్య ,మాడా శ్రీనివాసరావు, మద్దిబోయిన బుల్లియ్య, అంగలకుదురు ప్రకాష్ రావు, నక్కల శేషాద్రి, బోయిన ముసలయ్య,పులుగు సముద్రాలు రెడ్డి, దోంతియిన కొండలు రెడ్డి, కాగిత విజయరాజు,కుంచాల శివ నాగిరెడ్డి, బాపట్ల నియోజకవర్గం ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి, మేకల యిర్మీయా, కర్లపాలెం మండల జనసేన అధ్యక్షులు గొట్టిపాటి శ్రీ కృష్ణ, జనసేన నాయకులు చిలకల సూరేంద్ర, యానాది, నాయకులు యేట్ర హరి ప్రసాద్ రెడ్డి,దొంతిబోయిన సఖీలేశ్వర్ రెడ్డి,దొంతియిన శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## ఆలపాటి గెలుపు ప్రజా విజయం

**రాజేంద్రప్రసాద్ విజయం కూటమిప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకం, విశ్వాసానికి నిదర్శనం : ప్రత్తిపాటి**

**బ్యాలెట్ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించడం, పట్టభద్రులు తమ ప్రభుత్వాన్ని ఆదరించడం శుభపరిణామం : పుల్లారావు**



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చ్4:**

" కూటమిప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం, విశ్వాసం తగ్గలేదని చెప్పడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే నిదర్శనం. పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా-గుంటూరు అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం సాధించడం సంతోషంగా ఉంది. 82వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఆలపాటికి పట్టభద్రులు పట్టం కట్టడం.. ప్రభుత్వంపై వారికున్న అచంచల నమ్మకాన్ని తెలియచేస్తోంది. పెద్దల సభలో ఆలపాటి ప్రజాసమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తాడని నమ్ముతున్నాం. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కూటమి బలపరిచిన శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్ర అభ్యర్థిగా గెలిచిన రాజశేఖర్ కు అభినందనలు. బ్యాలెట్ ఓటింగ్ లోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించడం, పట్టభద్రులు తమ ప్రభుత్వాన్ని ఎంతగానో ఆదరించడం శుభపరిణామం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# మహిళల సమస్యలపై డిబేట్ నిర్వహించిన వేటపాలెం ఎస్సై







**వేటపాలెం,పెన్ పవర్,మార్చ్ 04**

మార్చి 1 నుండి 8 వరకు "మహిళా దినోత్సవ వారోత్సవాల్లో" భాగంగా మంగళవారం వేటపాలెం మండలం పందిళ్ళపల్లి హైస్కూల్లో "మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు" సంబంధించి 6, 7, 8 తరగతుల బాలికలకు వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో "డిబేట్" నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సభలో 7, 8 తరగతులకు చెందిన బాలికలు ఇరపని లాస్య శ్రీ, గద్దె పావని, బట్ట రిషిత, డక్కుమళ్ల సిరివల్లి మొదలగు విద్యార్థినీలు "డిబేట్లో" పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ, ప్రాచీన భారతీయ సమాజంలో బాలికలు, మహిళలు అనేక సామాజిక దురాచారాలకు, వేధింపులకు గురయ్యారని, ముక్కు పచ్చలారని 3 సంవత్సరాల బాలికలకు పండు ముసలైనటు వంటి మగవాళ్ళతో బలవంతంగా ద్వితీయ వివాహం చేసేవారని, అతను కొంతకాలానికే మరణించినప్పుడు, అభం శుభం తెలియని ఆ బాలికలు జీవితకాలమంతా వితంతువులుగా మార్చబడి, ఏ శుభకార్యాలకు, చదువుకోవడానికి అనుమతించేవారు కారని, ఇంకా సతీసహగమనం, వితంతు పునర్వివాహ నిషేధం, స్త్రీ అవిద్య, వంటింటికే పరిమితం కావడం, వరకట్నం మొదలగు దురాచారాలు ఎదుర్కొన్నారన్నారు. అయితే రాజా రామ్మోహన్ రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, జ్యోతిరావు పూలే, కందుకూరి వీరేశలింగం, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే లాంటి సంఘ సంస్కర్తల కృషి, ప్రోత్సాహంతో మహిళలు నాటి సమాజంలో అనుసరిస్తున్న సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి, రాజ్యాంగం ద్వారా, స్వతంత్ర భారత ప్రభుత్వ చట్టాల ద్వారా, పురుషులతో సమానంగా అన్ని హక్కులు పొందారాని, అంతేకాకుండా ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం పొంది, నేడు మహిళలు పురుషులకు దీటుగా అంతరిక్షంలోకి వెళ్లడం లాంటి అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటుతున్నారు అని అన్నారు. అయితే ఇప్పటికీ కొన్నిచోట్ల గృహహింస, పని పిల్లగా, వరకట్న వేధింపులు, మానభంగాలు, ప్రేమ పేరుతో మోసం చేయడం, యాసిడ్ దాడులు, కళాశాలలో ర్యాగింగ్ పేరిట స్త్రీలను వేధించటం, ఆ వేధింపులకు గురైన వారు ఆత్మహత్య చేసుకోవడం, స్వేచ్ఛగా సమాజంలో సంచరించే అవకాశం లేకపోవడం, ఉద్యోగం చేసే ప్రదేశంలో అవమానాలకు గురికావడం, పొలం పనులలో, కర్మాగారాల లో, ఇంటి నిర్మాణ పనులలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం, ఇప్పటికీ కొన్ని పాఠశాలల్లో బాలికలకు కనీస సౌకర్యాలు లేకపోవడం లాంటి అసమానతుల కు, వివక్షతల కు, అకృత్యాలకు బలి అవుతున్నారని అన్నారు. బాలికలకు, మహిళలకు ఈ వివక్షతల నుండి, వేధింపుల నుండి పోలీస్ శాఖ రక్షణ కల్పించి, బాలికల, మహిళల పట్ల అకృత్యాలకు పాల్పడేవారిని, వివక్షతలకు గురి చేసే వారిని న్యాయశాఖ శిక్షించినట్లయితే మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి బాలికలు కూడా ఉన్నత విద్యను అభ్యసించి, ఉద్యోగాలు, స్వయం ఉపాధి పథకాలు చేపడుతూ, తమ కాళ్ళ మీద తాము నిలబడి, మహిళా సాధికారతను సాధించి, అన్ని రంగాలలో రాణిస్తూ, కుటుంబ అభివృద్ధికి, సమాజాభివృద్ధికి కృషి చేయగలరని మాట్లాడారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ బాలికల ఆవేదనను అర్థం చేసుకొని, పాఠశాల లో గాని, సమాజంలో గాని, మీ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, ఏమైనా సమస్యలు ఎదురైనా, మీరు ఏమాత్రం భయపడకుండా, ధైర్యంగా 112 కి ఫోన్ చేసినట్లయితే, వెంటనే పోలీస్ శాఖ మీకు రక్షణ కల్పించి, మీ పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిని శిక్షించడం జరుగుతుందని అభయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ చెరుకూరి రాంబాబు, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహనరావు, శంఖం లలితా పరమేశ్వరి ఉమ్మిటి వేణుగోపాలరావు, కర్ణ నాగేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీహరి రాయల్ ను పరామర్శించిన ఆకుపాటి



**పామూరు, పెన్ పవర్ మార్చి 04**

కాలేయ వ్యాధితో బాధపడుతున్న రాయలసీమ బలిజ మహాసభ అధ్యక్షులు, రాష్ట్ర మంత్రివర్యులు పొంగూరు నారాయణ కు అత్యంత ఆప్తులు వెలిశెట్టి శ్రీహరి రాయల్ ను నెల్లూరులోని తన నివాసంలో కలిసి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్న ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ శ్రీహరి రాయల్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## డాక్టర్ ఉగ్ర ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ యువ నాయకులు



**పామూరు, పెన్ పవర్ మార్చి 04**

ఆంధ్రప్రదేశ్ సచివాలయ ప్రాంగణంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా పట్టణ టిడిపి నాయకులు. డాక్టర్ ఉగ్ర ను కలిసిన వారిలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, షేక్ మస్తాన్, టిడిపి నాయకులు వాయినేని రాఘవ, యలమందల అస్లీమ్, కవులూరి కాజా రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు పరిశీలన



**కొనకనమిట్ల పెన్ పవర్ మార్చి 4**

చిన్నారి కట్ల గ్రామ పంచాయితీలో చేపడుతున్న పారిశుధ్య పనులను డిఎల్పివో హనుమంత రావు పరిశీలించారు.గ్రామంలో ప్రశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఎప్పటికపుడు చెత్త చెదారం తొలగించాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు.ప్రతి ఇంటికి వెళ్లి తడి చెత్త,పొడి చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనురాధ, ఈఓ పిఆర్డి శ్రీదేవి,పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శాకవరం గ్రామంలో పొగాకు క్షేత్ర దినోత్సవం

**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 4**



పొగాకు బోర్డు కందుకూరు రెండవ వేలం కేంద్రం పరిధిలోని మండలంలోని శాఖవరం గ్రామంలో సిరి మరియు ఎఫ్ సిఆర్ -15 వంగడాల మధ్య ఉత్పత్తి, నాణ్యత లో పోలిక అనే అంశం పై రైతులకు , సిబ్బంది కి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ అడుగు ఆకులు వదిలేసి పక్కానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలి అని అన్నారు. ఆకు అల్లిక సమయం లో టార్పాలిన్ పట్టలు విడిగా వాడాలన్నారు. గ్రేడింగ్ సమయం లో బుట్టలను అందు బాటులో ఉంచుకొని అన్యపదర్దాలను అందులో వేయాలని చెప్పారు. బ్యారన్ లో క్యూరో మీటర్ వాడాలని దీనివలన అగ్ని ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు. ఇంకా బ్యారెన్ లో క్యరింగ్ సమయం లో తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రత్తలు గురించి తెలియజేశారు. క్యూరింగ్ ల వారీగా పొగాకు మండెలు పెట్టుకోవాలి అని ఈ సంవత్సరం గ్రేడ్ లు వారీగా మార్కెట్ ఉంటుందని చెప్పారు. కాబట్టి బేల్స్ కూడా అలానే కట్టుకోవాలి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఐటిసి వేంకటేశ్వర రావు ,జిపిఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాస రావు, పొగాకు బోర్డు సిబ్బంది, మరియు రైతులు పాల్గొన్నారు.

# భద్రతే నీజీవితానికి నేస్తం.. అది లేకుంటే నీ జీవితం అస్తవ్యస్తం...

**సరిహద్దుల్లో కాపలా కాస్తూ దేశ భద్రత కోసం ప్రాణాలు పణంగా పెడుతున్న సైనికులకు సెల్యూట్....**

**మన భద్రత కోసం వారి ప్రాణాలు ఫణంగా పెడుతున్న సైనికుల కుటుంబాలకు అండగా ఉండడం మనందరి బాధ్యత..**

**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూప రెడ్డి.**



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 4**

ఆధునిక కాలంలో మన జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయి.మానవ జీవితంలో వేగం పెరిగింది.నలుగురు కలిసి మాట్లాడుకునే పరిస్థితి లేకుండా పోయింది.ఇదే క్రమంలో వ్యక్తిగత భద్రత తగ్గుతుంది.పనిచేసే ప్రదేశంలో భద్రతను పెంపొందించడానికి ప్రతిఏటా మార్చి4 న జాతీయ భద్రతా దినోత్సవాలను నిర్వహిస్తారని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు మంగళవారం జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇందులో భాగంగా "నేషనల్ ఆక్యుపేషనల్ సేఫ్టీ అండ్ హెల్త్ క్యాంపేన్" మార్చి 4 నుండి వారంరోజులు చేపట్టతారు. ఉద్యోగులు, సామాన్య ప్రజలు తమ జీవనవిధానంలో, వృత్తుల్లో భద్రత, ఆరోగ్య రక్షణను ఒక అంతర్గత భాగంగా మలుచుకునేలా చేయడం ఈ క్యాంపెన్ లక్ష్యం అన్నారు. భారత ప్రభుత్వం, శ్రామిక మంత్రిత్వ శాఖ(లేబర్ మినిస్ట్రీ) 1966 మార్చి 4వ తేదీన జాతీయ భద్రతా మండలి(నేషనల్ సేఫ్టీ కౌన్సిల్)ని స్థాపించిందని. భద్రత, ఆరోగ్యం పర్యావరణాలపై అవగాహన పెంపొందించడం ఈ మండలి లక్ష్యం అన్నారు సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, సెమినార్లతో పాటు సేఫ్టీ ఆడిట్లు వంటి కార్యక్రమాలను ఈ మండలి నిర్వహిస్తుందని.భద్రతా మండలి అధ్వర్యములోనే :" రహదారి భద్రతా దినోత్సవాలు , అగ్నిమాపక వారోత్సవాలు , ప్రపంచ పర్యావరణ దినోత్సవాలు " నిర్వహిస్తారన్నారు . ప్రతిరోజూ పత్రికల్లో కనిపించే వార్త రోడ్డు ప్రమాదం . మన దేశములో ప్రతియేటా దాదాపు 60 వేల మంది లక్షమంది వరకు రోడ్డు ప్రమాదాలకు గురుయైమరణించడం ,తీవ్రముగా గాయపడడం జరుగుతున్నదని .ఈ రోడ్డు ప్రమాదాలలో అత్యధికం మానవ తప్పిదాలవల్ల జరుగుతున్నవేనన్నారు. వాహనదారులు అతివేగం గా నడపడం , రహదారుల మీద నడిచేవారు చూపే నిర్లక్ష్యం వంటివి ఈ ప్రమాదాలను సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. వీటితో పాటుగా కర్మాగారాలలో జరిగే ఇతర ప్రమాదాలు , అగ్నిప్రమాదాలు వంటివి నిత్యం సంభవిస్తున్నాయి. పనిచేసేందుకు వెళ్ళినవారు తిరిగి క్షేమం గా ఇండికి వస్తారో ... రారో అన్నఆందోళనతో కుటుంబ సభ్యులు బతకాల్సివస్తుందని. కుటుంబ పెద్దకు ప్రమాదము జరిగినా, ప్రమాదములో మరణించినా ఇక ఆ కుటుంబము మొత్తము కోలుకోనివిధంగా దెబ్బతుంటుందని. అందుకే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భద్రతను పాటించాలని . ప్రతి కార్మికుడూ తాను తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటే , సూచించిన పద్దతులను పాటిస్తే ప్రమాదాలు సంభవించవు అన్నారు .స్వాతంత్రం రాకముందు మన దేశములో పారిశ్రామికీకరణ అంతంత మాత్రమే.ఆ తరువాత పెరిగిన పరిశ్రమలతో పాటు ప్రమాదాలూ పెరగడం మొదలైనదన్నారు. ప్రముఖ పారిశ్రామిక కేంద్రము ముంబైలో కార్మికుల భద్రత గురించి చర్చ 1962లో మొదలైనదని .1962 లో జరిగిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రుల సమావేశములో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన అంశాలమీద చర్చ జరిగిందని . ప్రమాదాల పట్ల అప్రమత్తత పెంచాలంటే ప్రచారము అవసరమని , అందుకు దానిని నిర్వహించడానికి , కార్మికులలో భద్రతపట్ల అవగాహన పెంచేందుకు ప్రభుత్వపరంగా ఒక సంస్థ అవసరమని గుర్తించారన్నారు . ఆ తర్వాత పారిశ్రామిక భద్రత మీద తొలి సమావేశము 1965 లో ఢిల్లీ లో నిర్వహించారని . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు , కార్మిక సంఘాలు , ఉద్యోగ సంఘాలు , పలు సంస్థలు పాల్గొన్న ఆ సభలో జాతీయ , రాష్ట్ర స్థాయిల్లో భద్రతామండలి ప్రారంభించాలని నిర్ణయించారనిపేర్కొన్నారు. డిసెంబర్ లో ఆ సమావేశము జరుగగా .. మార్చి 04 -1966 న జాతీయ భద్రతామండలి రూపు దిద్దుకున్నదని . కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ కింద పనిచేసే ఆ మండలి ప్రారంభమయిన మార్చి 04 నే జాతీయ భద్రతా దినోత్సవంగా జరపాలని నిర్ణయించారన్నారు . ఆ రోజు నుండి వారం రోజులు పాటు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారని . స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన ఈ సంస్థ భద్రత , ఆరోగ్యము , పర్యావరణ అంశాలను దేశములోని వివిధ ప్రాంతాలకు చేరవేయడం ప్రధాన లక్ష్యం గా పెట్టుకుందన్నారు . పారిశ్రామిక రంగానికి చెందిన వారినందరినీ ఇందులో భాగస్వాములను చేయడం రెండవ లక్ష్యము . భద్రత కల్పించడంలో ప్రతి ఒక్కరూ తమవంతు పాత్రను గుర్తెరిగి అనుసరింపచేసేందుకు ఈ సంస్థ కృషిచేస్తుందని తెలిపారు. ప్రతి పనిలోను ఏదో ఒక ప్రమాదము పొంచివుంటుందని . కొన్ని రకాల ప్రమాదాలు ముందుగా పసిగట్టలేము . కానీ ప్రమాదాలలో అధికశాతము అజాగ్రత్తవల్ల సంభవించినవేనన్నారు . అవి రహదారి ప్రమాదాలైనా , పారిశ్రామిక ప్రమాదాలైనా ఒకటే . నానాటి ప్రమాదాల సంఖ్య పెరుగున్నందున పారిశ్రామిక , రహదారి భద్రతల మీద దృష్టి పెంచారని . ప్రాణనష్టం అధికం గా ఉన్న ఈ రంగాలతో పాటు అగ్ని ప్రమాదాల నివారణ గురించి కూడా ప్రచారము నిర్వస్తారన్నారు . పారిశ్రామికవేత్తలు కల్పించాల్సిన భద్రతా ఏర్పాట్లు , కార్మికులు పాటించాల్సిన జాగ్రత్తలును వివరించి , వాటిని అమలుజరిగేలా ప్రచారాన్ని భద్రతా వారోత్సవ సందర్భముగా నిర్వహిస్తారనిపేర్కొన్నారు.

## పేదల ఆశాజ్యోతి బొల్లా మాల్యాద్రి చౌదరి

**నివాళులర్పించిన టిడిపి నాయకులు**

**జోహార్ బిఎంసి అంటూ నినాదాలతో హోరెత్తిన టిడిపి కార్యాలయం**





**పామూరు, పెన్ పవర్ మార్చి 04.**

పామూరు మాజీ జడ్పిటిసి, సీనియర్ రాజకీయ నాయకులు, రాజకీయ దురంధరులు కీర్తిశేషులు బొల్లా మాల్యాద్రి చౌదరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయం నందు పామూరు మండల టిడిపి నాయకులు, బిఎంసి అభిమానులు ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ నియోజకవర్గ రాజకీయాలలో ముఖ్యంగా పామూరు మరియు పిసి పల్లి మండలాల్లో ఎక్కువమంది అభిమానులు , అనుచర గణాన్ని కలిగిన ఏకైక నాయకుడు బిఎంసి అని వారు కొనియాడారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడే వ్యక్తిత్వం ఎవరైనా ఆయననుంచే నేర్చుకునే విధంగా రాజకీయాల్లో పనిచేశాడని వారన్నారు. ఎన్నికలకు ముందుగానే కనిగిరి నుంచి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుకు రెండు మండలాల్లోని నాయకులతో కార్యకర్తలతో పలు దపాలు సమావేశాలు నిర్వహించి, ఉగ్ర విజయాన్ని ముందుగానే బీఎంసీ నిర్ణయించారని స్థానిక నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు, చుంచు కొండయ్య, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, పాలపర్తి రమణయ్య, మన్నం రమణయ్య, గోళ్ళ వీరబాబు, తడికమళ్ళ సుబ్బారావు, ఆవుల రవణమ్మ, మద్దిశెట్టి రమాదేవి, ఓరుగంటి సుబ్బమ్మ, జాజం రమణమ్మ, ఎరగొర్ల రమేష్, మెంటా నరసింహారావు, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 31తేదీ లోగా 100శాతం పన్నుల వసూళ్లే లక్ష్యంగా పనిచేయాలి

***ఏప్రిల్ 15నుంచి పట్టణంలో ప్రతి రోజూ తాగునీటి విడదల -అధికారులు ఈ దిశగా సమాయుత్తం కావాలి***

***ప్రజలకు జవాబుదారిగా వ్యవహరిస్తూ సమస్యలు పరిష్కరించాలి -మున్సిపల్ ఆర్డీ హరికృష్ణ***

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 4:**

చిలకలూరిపేట:ప్రజలకు జవాబుదారిగా వ్యహరిస్తూ, ప్రజల సమస్యలను పెండింగ్ లేకుండా పరిష్కరించటానికి అధికారులు, ఉద్యోగులు కృషి చేయాలని మున్సిపల్ ఆర్డీ హరికృష్ణ కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన రెవిన్యూ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మార్చి 31వ తేదీలోగా 100 శాతం పన్నులు వసూలు చేయాలి ఈ సందర్భంగా ముందుగా రెవిన్యూ విభాగం అధికారులు, ఉద్యోగులతో ఆర్డీ హరికృష్ణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల వసూలులో వేగం పెంచాలని, మార్చి 31వ తేదీ నాటికి 100 శాతం పన్నుల వసూళ్ల టార్గెట్ గా నిర్ధేశించుకోవాలని సూచించారు. పన్నుల వసూళ్లలో అలసత్వం ప్రదర్శించే ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పెండింగ్ పన్నుల వసూళ్లకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజూ పన్నుల వసూళ్లపై సమీక్షించాలని, వసూళ్లలో వెనుక బడ్డవారిపై సిబ్బంది, ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

**ఏప్రిల్ 15 నుంచి ప్రతి రోజూ పట్టణంలో తాగునీటి సరఫరా...**





రానున్న వేసవికి సంబంధించి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఆర్డీ హరికృష్ణ ఆదేశించారు. ఇంజినీరింగ్ విభాగం అధికారులు, ఉద్యోగులతో సమీక్ష నిర్వహించిన ఆయన పట్టణంలో లీకులను సరిచేసి, రానున్న ఏప్రిల్ 15 తేదీ కల్లా ప్రతి రోజూ నీటి సరఫరా జరిగటానికి సమాయుత్తం కావాలని ఆదేశించారు. లీకుల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అటువంటి లీకులను యుద్ద ప్రాతిపదికన సరిచేయాలని సూచించారు. ప్రస్తుతం పట్టణంలో రోజు మార్చి రోజు తాగునీరు విడదల చేస్తున్నారన్నారని, ఏప్రిల్ 15 తేదీ నుంచి ప్రతి రోజూ తాగునీరు అందించేలా ప్రణాళిక బద్దంగా వ్యవహరించాలని కోరారు. అధికారులు ఈ దిశగా టార్గెట్ నిర్ధేశించుకొని పనిచేయాలని కోరారు. నీటి వృధాను తగ్గించాలని, వేసవిలో అధికారులు అప్రత్తంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు, మున్సిపల్ డీఈఈ షేక్ అబ్దుల్ రహీం, మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహాలను తనిఖీ చేసిన ఏ బిసి డబ్ల్యూ సుబ్బారావు

**వసతిగృహాల సంక్షేమాధికారులు లేని వైనం**

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 4**

గిద్దలూరు సహాయ బిసి సంక్షేమాధికారి సుబ్బారావు యడవల్లి, అనుమలవీడు బిసి సంక్షేమ వసతిగృహాల ను ఆకస్మిక తనికీలు చేశారు . ఆయన వసతి గృహాలు వెళ్లే సమయానికి విధుల్లో ఉండాల్సిన వసతిగృహాల సంక్షేమాధికారులు వసతి గృహంలో లేనట్లు తెలిసింది . వసతి గృహ సంక్షేమాధికారి ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఖచ్చితన్గా ఉండాలి కానీ వారు వసతి గృహానికి వెళ్ళేసమయానికి లేకపోవటం తో అవాక్కయ్యారు , సాధారణంగా వార్డెన్ లు టైమింగ్స్ ఉదయం 6 గం "నుండి 9 గం వరకు ఆ తరువాత12-30నుండి 2 గం'వరకు సాయంత్రం 5-30 నుండి 9 గం ఉండి తీరాలని నిబంధనలున్నాయి. కానీ నిబంధనల ప్రకారాం వసతి గృహ సంకేమాధికారులు ఉండటంలేదని తెలుస్తుంది.

## ఆర్టీసీ బస్టాండ్ లోని హోటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ పీ.శ్రీ హరి బాబు

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 4:**

చిలకలూరిపేట : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న టిఫిన్ హోటల్ ను మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు మంగళవారం నాడు ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులకు కమిషనర్ పలు సూచనలు చేశారు ఆహార పదార్థాలను శుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలనీ హెచ్చరించారు కాలం చెల్లిన ఆహార పదార్థాలు ఎప్పటికప్పుడు బయట పడేయాలని సూచనలు చేశారు. అనంతరం పట్టణంలో పారిశుధ్య పనులను తనిఖీ చేపట్టారు.





On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com